రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# దుద్యాల్‌లో పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు

-స్థల పరిశీలన చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి

**దుద్యాల్, మే 15, ప్రభాతవార్త:** జిల్లాలోని దుద్యాల్ మండల పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు తాండూర్-మహబూబ్‌నగర్ జాతీయ రహదారిలో దుద్యాల్ గేట్ సమీపంలో కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. సర్వేనెంబర్ 1090లో 2.18 ఎకరాల ప్రభుత్వ భూమిలో దుద్యాల్ మండల పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు సంబంధించిన పత్రాల ు రెవె న్యూ అధికారులు పోలీస్ శాఖకు గతంలోనే అప్పచెప్పారు. దీంతో పోలీస్ ఉన్నత అధికారులు, కలెక్టర్ స్థల పరిశీలన చేసి త్వరలోనే నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, దుద్యాల్ ఎస్సై యాదగిరి ఇతర సిబ్బంది ఉన్నారు.

# బొడ్రాయి ఉత్సవానికి రూ.50 వేలు విరాళం

**ఘట్‌కేసర్,మే 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో ప్రారంభమైన బొడ్రాయి ఉత్సవానికి ముదిరాజ్ స ంఘం నుంచి రూ.50వేలువిరాళం ఇచ్చారు. ఘట్‌కేసర్‌లోని ప్రతిష్టించనున్న బొడ్రాయి ప్రాంగణంలో గురువారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బర్ల కిష్టయ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులు పాల్గొని ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.50,000లు అందజేశారు. బొడ్రాయి ప్రతిష్టాపన పూజల నిర్వహణ కోసం పెద్దలు వివిధ వర్గాల నుంచి విరాళాలు సేకరించారు. ఈమేరకు ముదిరాజ్ స ంఘం నుంచి యాభై వేయిలు అందించారు.మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరి యాదవ్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పసులాది చంద్రశేఖర్, బర్ల రాధాకృష్ణ, మెడబోయిన నరేశ్, రొడ్డ యాదగిరి, ఎర్రోళ్ల సత్యనారాయణ, రెడ్డబోయిన శ్రీశైలం, బర్ల అంజనేయులు, మన్నె ఐలయ్య, అక్కి వెంకట్, మెడబోయిన రవీందర్, బర్ల మచ్చే ంధర్, నర్రా పోచయ్య, రమేశ్, పల్లె విజయ్, సంజయిలు

# ఎంఆర్‌ఎఫ్ కంపెనీలో ఉద్యోగాలకు ధరఖాస్తులఆహ్వానం

-జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15, ప్రభాతవార్త:** గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వసతితో కూడిన శిక్షణ, ఉద్యోగ అవకాశంఎంఆర్‌ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్(సదాశివపేట,ఎన్కెపల్లి) నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్‌సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు మే 17 శనివారం ఉదయము 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంఆర్‌ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సుమారు 200 డెవలప్ ది స్కిల్ ఇన్ మ్యా నుఫ్యాక్చరింగ్ ఆపరేషన్స్ నందు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించ బడు తాయని తెలిపారు. ఈ ఉద్యోగానికి 18 నుంచి 24 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్,ఐటీఐ, డిగ్రీ, పాస్ లేదా ఫెయిల్ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ ఉద్యోగాలు సదాశివపేట, ఎన్కెపల్లిలో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ ఉచిత వసతితో కూడిన శిక్షణ, ఉద్యోగ అవకాశం కల్పించబడు నని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ను సంప్రదించాలని తెలిపారు.

# సిసి రోడ్లు మంజూరు చేయాలి

మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి

**చేవెళ్ల,మే 15, ప్రభాతవార్త:** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రతి కాలనీకి సిసి రోడ్లను మంజూరు చేయాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి కోరారు. గురువారం చేవెళ్ల ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యను గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి కలిసి వినితి పత్రం సమర్పించారు. చేవెళ్ల సిపిఐ కాలనీ నుండి మల్లన్నగుడి ముందు నుండి వెంకటరమణకాలనీ మీదుగా జిల్లా పరిషత్ గల్స్ హైస్కూల్ వరకు, టీచర్స్ కాలనీ, కెజిఆర్ గార్డెన్ నుండి అరుణ గార్డెన్ వరకు, రంగారెడ్డినగర్ కాలనీ కమాన్ నుండి సీల్వర్ డెల్ స్కూల్ వరకు, పాత రిజిస్ట్రేషన్ కార్యాయం ముందు కాలనీకి సిసి రోడ్లను మంజూరు చేయాలని కోరారు. చేవెళ్ల లోని ప్రతి కాలనీలో సిసి రోడ్లును వేసేందుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.చేవెళ్లలోని ప్రతి కాలనీకి సిసి రోడ్లను మంజూరు చేస్తామని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య హామి ఇచ్చారని గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటిమాజీ డైరెక్టర్‌మంగళి యాదగిరి తెలిపారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

కొడంగల్,మే 15ప్రభాతవార్త



పర్సాపూర్ రైతు వేదికలో ప్రక్రియను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి తులసి

వ్యవసాయ శాఖ అద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కిలకమైన ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంభందించిన నమోదు ప్రక్రియను ప్రారంబించారు.గురువారం మండల వ్యవసాయ అధికారి జీ.తులసి రుద్రారం,పర్సాపూర్ రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీపతిరెడ్డి,రాజు రాథోడ్,అశ్వినిలు చేస్తున్న విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంభందించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని,ఈ క్రమంలో తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్‌కార్డు నెంబర్ ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబర్ అందించాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి తులసి తెలిపారు.ఈ మొబైల్ నెంబర్‌కు మూడు ఓటీపీలు రావడం జరుగుతుందని,ఈ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించినట్లుయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య కొరకు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టినటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుందన్నారు.ఇందుకుగాను రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పూర్తి వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు అంజేయాలని తెలిపారు.ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.ప్రధానంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి,పసల్ భీమా యోజన రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన తదితర పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం తో పాటు ప్రధానంగా వచ్చే 20వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధుల విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి అని తెలిపారు.

# మానవహక్కుల కమిషన్‌కు ఆశ్రయించిన సీనియర్ సిటిజన్

## జూన్ 30వరకు నివేధిక దాఖలు చేయాలని

మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు కమీషన్ ఆదేశాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 15, ప్రభాతవార్త**

తన భార్య, కుమారులు తనను వేధించారని, బలవంతంగా ఇంటి నుంచి వెళ్లగొట్టారని, తన వస్తువులు, అద్దె ఆదాయం తనకు ఇవ్వలేదని ఆరోపిస్తూ సీనియర్ సిటిజన్ షార్వాలే నర్సింగ్‌రావు తెలంగాణ మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. దీనికి తెలంగాణ మానవహక్కుల కమిషన్ స్పందించి ఈ కేసును పరిగణలోకి తీసుకుని చర్యలు చేపట్టింది. పరిష్కారం కోసం సంబంధిత అధికారికి సూచించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. గురువారం దీనికి సంబంధించి తెలంగాణ మానవహక్కుల కమిషన్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్ మండలం నాచారం, మల్లాపూర్, మిర్‌పేట్ ఎపి కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్ షార్వేల్ నర్సింగ్‌రావు తనకు న్యాయం చేయాలని తెలంగాణ మానవహక్కుల కమిషను ఆశ్రయించారు. అయితే తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వాహణ, సంక్షేమ చట్టం 2007ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని, కేసును సమగ్ర దర్యాప్తు చేసి పరిష్కారం కోసం సంబంధిత అధికారికి సూచించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను ఆ కమీషన్ ఆదేశించింది. తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేధికను వచ్చె జూన్30వ తేదీ నాటికి కమీషన్ ముందు దాఖలు చేయాలని కమిషన్ కలెక్టర్‌ను ఆదేశించారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు




**శంకర్ పల్లి, మే 15, ప్రభాతవార్త:** అన్యాయంగా ఆక్రమించుకున్న భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ తండావాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం 125వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలో పలువురు గిరిజనులు కూర్చొని మాట్లాడారు. తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకొని తమపైనే కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయమై మంత్రులు ఎమ్మెల్యేలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేసే వరకు రిలే నిరాహార దీక్షలను విరమించేది లేదన్నారు.

# కొడంగల్ ఆసుపత్రి పనులు సిఎస్ రామకృష్ణారావు తనిఖీ

- 220 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన
- పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం
- ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలు,ప్రసవాల సంఖ్యపై ఆరా
- హరేకృష్ణ సంస్థ అల్పాహార కిచెన్ షెడ్ పరిశీలన

కొడంగల్,మే 15ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి కే .రామకృష్ణరావు వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో పర్యటించారు. గురువారం నారాయణపేట్ జిల్లాలో అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం కొడంగల్‌కు చేరుకున్న ఆయన కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొడంగల్ ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నందున 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా సామర్ద్యాన్ని పెంచుతూ నిర్మించబడుతున్న పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంభందిత ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు.రానున్న సెప్టంబర్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిర్మాణ పనుల పూర్తితో ప్రస్తుత ఆకాడమిక్ సంవత్సరంలోనే వైద్య కళాశాల ప్రారంబించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఆసుపత్రికి రోజువారిగా వస్తున్న వివరాలను,ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాల సంఖ్యపై ప్రధాన కార్యదర్శి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా నర్సింగ్ కళాశాల,ప్రభుత్వ ఆసుపత్రి విద్యార్దినీల,సిబ్బంది వివరాలపై ఆయన ఆరా తీశారు.అనంతరం కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో గల హరేకృష్ణ సంస్ద కిచెన్ షెడ్‌ను పరిశీలించారు.హరేకృష్ణ సంస్ద ద్వారా పాఠశాలలకు అల్పాహర సరఫరా చేస్తున్న విధానంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.హరేకృష్ణ సంస్ద నిర్మాణ ఖర్చు,విద్యార్దులకు రోజువారిగా అందించే అల్పాహరం,ఎన్ని మండలాలకు అందిస్తున్న తదితర వివరాలను ప్రధాన కార ్యదర్శి అడిగి తెలుసుకున్నారు.అలాగే త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులకు మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు కొడంగల్‌కు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార ్యదర్శి కే.రామకృష్ణరావుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిలు పూలబొకెను అందిస్తు స్వాగతం పలికారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార ్యదర్శి పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ ఐన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్,వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పద్మ,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ,ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ చం ద్రప్రియ,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,తహాశీల్దార్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

-



ఫోటోవార్త:కెడిఎల్ 1పిహెచ్: కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార ్యదర్శి



కొడంగల్‌లో హరేకృష్ణ సంస్థ కిచెన్ షెడ్‌ను పరిశీలిస్తున్న ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు

# కలెక్టరేట్‌లో అధికారులతో సిఎస్ సమీక్షలు

-పభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాల ు సక్రమంగా అమలు అయ్యే విధంగా అధికారులు పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ శాఖల పనితీరు, చేపట్టాల్సిన వివిధ అంశాలపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల నుద్దేశించి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వారికి అందేలా అధికారులు పనిచేయాలన్నారు. ఒక్క శాతం ఉన్న ఉద్యోగులుగా మనం 99 శాతం ఉన్న ప్రజలకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. రైతులు సన్న రకం బియ్యాన్ని పండించే విధంగా ప్రోత్సహించాలని తెలుపుతూ, సన్న బియ్యం పండించే వారికి అదనంగా 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో పాటు అన్ని కుటుంబాలకు పోషక ఆహారాన్ని అందించే లక్ష్యంగా చౌక ధర దుకాణల ద్వారా సన్న బియ్యాన్ని ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. రాజీవ యువ వికాస్ పథకం ద్వారా యువతకు ఉపాధి కలిగేలా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ పథకం వివరాల ు ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల ు బలోపేతం చేయాలని, విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొంచేవిధంగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పారిశుధ్య వ్యవస్థ ను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ కార్యదర్శి అధికారులకు సూచించారు. ప్రభుత్వం రెవి న్యూ సమస్యలు పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా వెసులుబాటు కల్పించిందని, ప్రజల సమస్యల పరిష్కార దిశగా అధికారులు అంకితభావంతో పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డిఓ వాసుచంద్ర, వివిధ శాఖల జిల్లా

# రూ.2.5 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం కబ్జా..?

షాద్‌నగర్ కమిషనర్‌కు కాలనీవాసుల ఫిర్యాదు
ఇంకా చర్యలు చేపట్టని మున్సిపల్ శాఖ



కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (మే15)** : పుణ్యానికి వస్తుందంటే స్మశానాలు, రోడ్లు, పార్కు స్థలాలు, ఇతర ప్రభుత్వ భూములను సైతం వదలని ఘనులు ఉన్నారు. బహిరంగ మార్కెట్‌లో లక్ష రూపాయలకు చదరపు గజం విలువైన రోడ్డు స్థలాన్ని ఓ ప్రబుద్ధుడు ఏకంగా కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించారు. ఇదేమని ప్రశ్నిస్తున్న స్థానికులను ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదిరిస్తున్నాడని వాపోతున్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీకి లిఖితపూర్వక ఫిర్యాదు అందినప్పటికీ అధికారులు సైతం ఎందుకు చోద్యం చూస్తున్నారో అర్థ కాని విషయం. దీని వెనక ఎవరున్నారు..? ఎక్కడి ధైర్యమో మున్సిపల్ అధికారులు తెలపాలి. పాత జాతీయ రహదానికి ఆనుకొని ఉన్న ఈ రోడ్డు స్థలం విలువ రెండున్నర కోట్ల పైమాటే అని స్థానికులు అంటున్నారు. సర్వే నెం.206పి, 207పిలో 1993లో గ్రామ పంచాయతీ లేఅవుట్ కింద ఇండ్ల స్థలాలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్లను వదిలి స్థలాలను చేశారు. మొత్తం 169 ప్లాట్లను అప్పట్లో ఏర్పాటు చేశారు. చాలామంది ఇళ్ల స్థలాలను కొనుగోలు చేసి ఇళ్లను నిర్మించుకున్నారు. ఇదే క్రమంలో నేషనల్ మార్ట్‌కు కొంత సమీపంలో ఎదురుగా న్యూ రాఘవేంద్ర కాలనీలోకి వెళ్లే దారిలో 20 ఫీట్ల రోడ్డు ఈ కాలనీకి వర్తిస్తుంది. ఎవరూ చూడరు, ఏమీ చేయరు అన్న ధీమా ఏమిటో కానీ ఓ ప్రబుద్ధుడు ఏకంగా 20 ఫీట్ల రోడ్డు కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించాడు. ఈ విషయమై ఫిబ్రవరి 6న కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన స్థలాన్ని ఎలా కబ్జా చేస్తారని కాలనీవాసులు, ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ప్రభాకర్, కిరణ్, శివ, రాజు, వినయ్ తదితరులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ ప్రాథమిక విచారణకు ఆదేశించారు. సంబంధితశాఖ అధికారి అక్కడికి వచ్చి పరిశీలించి వాస్తవాలను గమనించి నిర్మాణాలు చేపట్టకూడదని, నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఆదేశాలు బేఖాతరు అయ్యాయి. మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులు నిబంధనల ప్రకారం వారిపై చర్యలు చేపట్టకపోవడంతో ప్రస్తుతం ఈ కబ్జాలు తొలగలేదు. 20 ఫీట్ల రోడ్డు నేషనల్ మార్టు ముందు పాత జాతీయ రహదారిని ఆనుకొని పొడువుగా ఉంటుంది. మధ్యలో అడ్డగోడ నిర్మించి కాంపౌండ్ వాల్ వేసుకున్నారు. గతంలో ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికులు ప్రశ్నిస్తే సదరు వ్యక్తి ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని వారిని బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు. పట్టపగలే ఈ చిత్ర విచిత్ర విన్యాసాలను కళ్లప్పగించి చూస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు ఎందుకు కబ్జాలను తొలగించడం లేదన్నది ప్రశ్న. ఇది ఇలాగే కొనసాగితే పట్టణంలో ఇక రోడ్లు, పార్కులు, తదితర ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసేందుకు అక్రమార్కులు సిద్ధంగా ఉంటారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ శాఖకు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని కమిషనర్ సునీత మీడియాకు వివరణ ఇచ్చారు. దానిపై టౌన్ ప్లానింగ్ అధికారి విచారణ జరిపారని, చర్యలు చేపడతామని అన్నారు.

# సీఎస్‌కేలో మాస్టర్ ప్లాన్

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
రూ.40లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (మే15)** : గత ప్రభుత్వం షాద్‌నగర్ పట్టణంలోని సీఎస్కెగ్రీన్‌విల్లాస్ ప్రాంతంలో పనుల ఎగవేతకు పాల్పడిందని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చర్యలు చేపట్టకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని, దాని ఫలితంగానే స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం సీఎస్‌కే గ్రీన్ విల్లాస్‌లో స్థానికులతో కలిసి దాదాపు రూ.40 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కాలనీలో దిక్సూచి బోర్డులకు సంబంధించిన పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ. , టీడీఎస్ నిధులు రూ.25 కోట్లు షాద్‌నగర్, కొత్తూరు మున్సిపాలిటీలకు సమకూర్చామని, మరిన్ని నిధులు రానున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ జమ్మద్‌ఖాన్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునిత, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, నాగమణి, రమాదేవి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ శేఖర్, సాదత్, జామి, శ్రీనివాస్ రెడ్డి, శివరాంరెడ్డి, శివానంద్, డాక్టర్ చందులాల్ రాథోడ్, బాలు, ఉస్మాన్, రంజిత్, బబ్బన్ సింగ్, ఉపేందర్ రాయ్, ఎంకే సింగ్, సుధాకర్ రెడ్డి, రజాక్, రవితేజ, మాధవులు, లింగారెడ్డిగూడెం అశోక్, గంగమోని సత్తయ్య, చంద్రశేఖర, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**దుండిగల్, మే 15, ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం నాగ్లూర్ గ్రామంలో గురువారం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కళాశాల, రాజేంద్ర నగర్ నుండి అసోసియేట్ డీన్ డా. ఎమ్ గోవర్ధన్ వ్యవసాయంలో మెలుకువలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, పాడి పంట, సమగ్ర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. సి.వి. సమీర్, డైరెక్టర్ ఐటీటీ, సీనియర్ ప్రొఫెసర్ రైతులకు నూతన వంగడా లను చీడపీడలను తట్టుకునే రకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. కె. శైలజ రైతులకు భూసార పరీక్ష ఉద్దేశ్యము, మట్టి నమూనా పరీక్షల ఆవ శ్యాకత, వరిలో ప్రధాన ఎరువులు వినియోగం. డ్రమ్ సీడర్ పద్ధతిలో భూసారాన్ని కాపాడుకోవడం, సేంద్రియ ఎరువుల వాడకం, జీవన ఎరువులూదగిరి, గ్రామ రైతులు భరత్ కుమార్, సుధాకర్, దేవేందర్ తదితరలతో పాటు వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ పిహెచ్‌డి విద్యార్థిని జి. కావ్య, ఎంఎస్‌సి విద్యార్థిని సిహెచ్ షుష్మ పాల్గొన్నారు.

## సుందరయ్య పార్కు అభివృద్ధికి చర్యలు

**చిక్కడపల్లి, మే 15 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సుందర య్య పార్కును రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ గురువారం మరోసారి సందర్శి ంచారు. ఈ సందర్భంగా పార్కు గురించి వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరా బాద్‌సెంట్రల్ అధ్యక్షుడు పివి. నిరంజన్‌రెడ్డి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనీల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ తన ఎంపి నిధుల నుంచి ఉపయోగించి పార్కు అభివృద్ధికి అండగా నిలు స్తానన్నారు. పార్కులో షటిల్ కోర్టు పునరుద్ధరణ, పిల్లల ఆట పరికరాల ఏర్పాటు చేయడంతో పాటు ఇతర అభివృ ద్ధి కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తానన్నారు.. క్లబ్ కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, కోశాధికారి దశరథ, ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, వాకర్స్ ఇంట ర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు నాగభూషణం, వాకర్స్ ఇంట ర్నేషనల్ మాజీ ఏపీపీ ఎస్.మురళీ కృష్ణ, క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎస్.రమేష్ రెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్.వివేక్, గవర్నర్ కార్యదర్శి శైలజా మోహన్, కాంగ్రెస్ నాయకులు కాసాని ఆనంద్, అంజియాదవ్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి

### - ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోనె ్మంట్,మే 15 ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ బోర్డు నియోజకవర్ గ్ం అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. గురువారం 8వ వార్డు బొల్లారం కళాసిగూడలో రూ.32 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు విడుదల చేసేందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నినిధులైన తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగినేని సరిత, మురళీ ముదిరాజ్, బోయిన్‌పల్లి మారె ్కట్ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్‌రెడ్డి, బిజెపి నాయకులు ప్రవీణ్, ధనుంజయ చారి, జైనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 327 యూనియన్‌లో చేరిన విద్యుత్ ఉద్యోగులు

**కంటోనె ్మంట్,మే 15 ప్రభాతవార్త:**

తెలంగాణ విద్యుత్ ఉదో ్యగులు,కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసి అనుబంధ సంస్థ 327 యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసీ దాస్, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్‌లు తెలిపారు. సికింద్రాబాద్ సర్కిల్‌లో పనిచేస్తున్న 12 మంది లైన్‌మెన్‌లు ఉద్యోగులు 1,104 యూనియన్‌కు రాజీనామ చేసి 327 యూనియన్‌లో చేరారు. వారికి తులసీదాస్ కండువాలు కప్పి తమ యూనియన్‌లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌నాయకులు గుర్రం మల్లేశం, వెంకటే శ్వర్లు బాషా, సాంబశివ చారి, రామక్రిష్ణ, ఇమ్రాన్, 327 యూని యన్‌లో చేరిననాయకులు రాజశేఖరం, సి.హెచ్.వెంకటేశం, జుబేదా బేగం, కార్తీక్, వెంకటేశం, బాలనరి ్సంహాతో పాటు మరో 6 మంది యూనియన్‌లో చేరారు.

## 17న తిరంగా ర్యాలీని జయప్రదం చేయండి : రాజేశ్వరరావు

**కెపిహెచ్బి కాలనీ, మే 15, ప్రభాతవార్త**మే 17వ తేదీన ట్యాంక్ బండ్‌పై నిర్వహించే తిరంగా ర్యాలీ సందర్భంగా కొంపల్లి ఎ.ఎమ్.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీన నిర్వహించే తిరంగా ర్యాలీలో కులమతాలకు అతీతంగా, పార్టీలకతీ తంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మన అందరిలో ఉన్న జాతీయ సమైక్యత భావాన్ని సగర్వంగా చాటి చెప్పా లని మన ఐక్యతను చూపించాలని రాజేశ్వరరావు పేర్కొన్నారు.

## పార్కు ఆక్రమణ దారులపై చర్యలు తీసుంటారా లేదా : ఆకుల సతీష్

**నిజాంపేట్, మే 15, ప్రభాతవార్త**

బాచుపల్లిలో కేవీఆర్ రేయిన్‌బో కాలనీ పార్కుని గత సంవత్సరం క్రితం ఆక్రమించుకొని ఆట వస్తువులు ధ్వంసం చేసినా, కనీసం పోలీస్ కేసు కూడా నమోదు చేయించని గత కమిషనర్ రామకృష్ణ లాగానే ప్రస్తుత కమిషనర్ కూడా రెండు రోజుల క్రితం మళ్లీ పార్కు ఆక్రమిం చుకొని ఫ్రీ కాస్ట్ వాల్ వేసుకున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆకుల సతీష్ ప్రశ్నించారు. 2000 గజాల పైచిలుకు పార్కు ఆక్రమణ వెనుక అధికార పార్టీ నాయకుడు ఉన్నాడని, అందుకే ప్రస్తుత కమిషనర్ చర్యలు తీసుకోవడం లేదన్నారు. కోర్టు పరిధిలో కేసున్నప్పుడు ఆక్రమణ దారులు ఫ్రీ కాస్ట్ వాళ్ళు ఎలా వేస్తారని కమిషనర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. చర్యలు తీసుకుంటారా లేదా పార్కు ఆక్రమించుకునే వారికి సహకరిస్తారా? చర్యలు తీసుకోకుంటే కలెక్టర్‌కి, హైడ్రా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఆకుల సతీష్ హెచ్చరించారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సాయివర్ధన్‌కు సన్మానం

**కంటోనె ్మంట్,మే 15 ప్రభాతవార్త:** ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్‌లో ఓల్డ్ మెడల్ సాధించిన సాయి వర్ధన్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి గర్వకారణమని బోయిన్‌పల్లిమార్కెట్ తొలి చైర్మన్, కాంగ్రెస్‌నేత ముప్పిడి గోపాల్ తెలిపారు. బిహార్‌లోని రాజగిరిలో నిర్వహించిన ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఓటీల్లో 275 కేజీల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కంటోన్మెంట్‌కు చెందిన ఎసాయి వర్ధన్ గోల్డ్ మెడల్ సాధించి నందుకు గురువారం హైదరాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియే షన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్, రాజ్‌గోపాల్ రెడ్డి, దర్గారవి, సాయి హర ్షవర్ధన్ తదితరు లు పాల్గొన్నారు

## క్రీడాకారున్ని అభినందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోనె ్మంట్,మే 15 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా బిహార్‌లోని ఔరంగ బాద్‌లో నిర్వహించిన ఖేలో ఇండి యా పోటీల్లో కంటోన్మెంట్ కాకగూడ ప్రాంతానికి చెంది న సాయి వర్ధన్ 89 కేజీల విభాగంలో, 275 కేజీల బరువు ఎత్తి స్వర్ణ పతకాన్ని సాధించిన క్రీడాకారున్ని, వారి తల్లిదండ్రులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ జుప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### 3వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ . . .

కంటోన్మెంట్ 3వ వార్డు మడ్‌పోర్ట్ చర్చిలైన్ రోడ్డు,శ్రీరామ్ నగర్,అంబేద్కర్ నగర్, గాంధీ నగర్‌లలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు : డి.యం.హరి

**కెపిహెచ్బి కాలనీ, మే 15, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలకు కూకట్పల్లి నుండి ప్రత్యేక బస్సు లు నడుపుతున్నట్లు డియం.హరి తెలిపారు. ఈనెల 15 నుంచి 26 వరకు పుష్కరాలు ఉంటాయని వెల్లడించారు. పుణ్య స్నానాలు ఆచరించేందుకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుచున్నారని తెలియజేశారు. కాలనీలో 40 మంది ప్రయాణికులు పుష్కరాళ్లకు వెళ్లద ్లుచుకుంటే కాలనీకే బస్సును పంపిస్తున్నట్లు డి.యం.హరితెలిపారు.బస్సుల కోసం సంప్రది ంచవలసిననెం బరు 8919493417లో సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని తెలియజేశారు.

## మహాకాళీ ఆలయంలో మంత్రి పొన్నం దంపతుల పూజలు

**బేగంపేట మే 15,ప్రభాతవార్త** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయ న సతీమణి మంజుల పూజలు నిర్వహించారు. గురు వారం మంత్రి సతీమణి మంజుల జన్మదినోత్సవం సంద ర్భంగా వారు అమ్మ వారి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆలయ సంప్రదాయాల ప్రకారం మంత్రి దంపతులకు ఆహ్వానం పలికి పూజలు నిర్వహిం పజేసారు.అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ పూజలలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి కామేశ్వర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## శాంతి భద్రతల కాపాడేందుకు సహకరించాలి

**గోషామహల్,మే 15ప్రభాతవార్త:**

శాంతి భద్రతలను కాపాడేందుకు గాను ప్రజలు పోలీసులకు సహక రించాలని గోషామహల్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు లు అన్నారు.ఇన్‌స్పెక్టర్‌గా పదవిబాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి

**చార్మినార్,మే 15 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిపిసిసి పరిశీలకులు సుబ్రమ ణ్య ప్రసాద్,కె.సురేష్ కుమార్‌లు అన్నారు.పాతబస్తీ దూద్ బౌలి ఉందాబజార్‌లో గురువారం బహదూర్‌పుర నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి పిలుపు మేరకు వాడ వాడల జై బాపు,జై భీం జై సంవిధానం యాత్రలు నిర్వహించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విరు ద్ధంగా అవలంబిస్తున్న ధోరణిని ఎండ గడుతూమహాత్మా గాంధీ,భీంరావు,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ల స్ఫూర్తిని నింపాలని తెలిపారు.పార్టీ ఆదేశాలు మేరకు సమావేశాలు నిర్వహిస్తున్నామని త్వరలో డివిజన్లలో కూడ సమావేశాలు ఏర్పాటు చేసి పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావటా నికి అన్ని చర్యలు తీసుకంటామని తెలిపారు. బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసంపాటు పడుతున్నదని తెలిపారు.పార్టీ కోసం పని చేసే నాయ కులకు,కార్యకర్తలకు తప్పకుండ సముచిత స్థానం కల్పిస్తుం దని ఆయన తెలియజేశారు.బహదూర్‌పుర నియోజక వర్గంలోని బ్లాక్ కమిటి,డివిజన్ల కమిటిల పదవులకు పలువు రు కాంగ్రెస్ నాయకులు ధరఖాస్తులు పెట్టుకున్నారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్య లాల్,సయ్యద్ షా ముజాహిద్,సయ్యద్ ఇక్బాల్,మహ్మద్ జబ్బార్,యువజన కాంగ్రెస్ నాయకులు ఫయాజ్,జ్యోతిశెట్టి, బిలాల్,డివిజన్ల అధ్యక్షులు భాను చందర్ యాదవ్,నజీర్ ఖాన్,నసీర్ ఫారూఖి,హమీదుద్దీన్,మెహాజ్ బేగం,జాకీర్ హుస్సే న్,అలీషాన్,బారి,శ్రీ కాంత్,రామకృష్ణలు పాల్గొన్నారు.

## 18న భూపతి చంద్ర స్మారక కథానికల పురస్కారాలు

**హైదరాబాద్,మే 15 ప్రభాతవార్త**

సాహిత్య చరిత్రలో కథానిక పక్రియ విశిష్టమైనది. మానవ జీవితంలోని సున్నితమైన అంశాలపై చర్చిస్తూ మనిషిని వికాసవంతం చేస్తుంది. తెలుగులోనూ వెలువడిన కథానికలు కొన్ని తరాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఈ పరంపరలో భాగంగా తెలుగు కథానిక మరింత ఉద్వేగభరి తమైన ఉత్తేజాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ కథానికల పోటీని ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వందలాది కథలు పోటీలకు వచ్చాయి. అందులో నుండి ఎంపిక చేసిన కథల వివరాలను భూపతి చంద్ర స్మారక కథనికల పోటీల అధ్యక్షుడు ఎం.ఎల్.కాంతారావు ప్రకటించారు. ప్రతి సంవత్సరం ఈ కథానికల పోటీలను ఎటువంటి ఆటంకాలను లేకుండా నిర్వ హించాలనే ధృడ సంకల్పంతో ఉన్నామని తెలిపారు.భూపతి చంద్ర స్మారక కథానికల పోటి 2025 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈ నెల 18వ తేది ఆదివారం సాయం త్రం 530 డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, ఆబిడ్స్‌లో నిర్వహిస్తున్నామని కాంతారావు తెలియజేశారు.ఉప్రశ్రీనివాస్ వెన్నెలరాగం, కె. వాసవదత్త రమణ సాగనీ పయనం,ఎన్ . గంగాలక్ష్మీ, శారద విజయం, పప్పు శాంతాదేవి ఏది ముఖ్యం? కథానికలకు అందించనున్నామని అన్నారు.

## కార్మికులను బిఓసిడబ్ల్యూ వెల్ఫేర్ కార్డు పథకంలో చేర్చండి : సుదర్శన్ రెడ్డి

**పేట్ బషీరాబాద్, మే 15, ప్రభాతవార్త**

తెలంగాణ భవన, నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి, అదనపు కార్మిక కమీషనర్ కార్యదర్శి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా.ఇ. గంగాధర్‌ని గురువారం హైదరాబాద్ కార్మిక శాఖ వారి కార్యాలయంలో టిపిసిసి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోతో పాటు తెలంగాణ అన్ని నియోజకవర్గాల వారిగా భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ కోసం కార్మిక భీమాలో ఉన్న బిఓసిడబ్ల్యూ వెల్ఫేర్ కార్డు పథకంలో చేరడానికి ప్రతి ఒక్క గృహ నిర్మాణ రంగ కార్మికుడు వారి కుటుం బాలు ప్రయోజనాలు పొందడానికి కార్మిక శాఖ వారి కార్యాలయం నుండి అలాగే మీ నుండి సహాయ సహ కార్యాలు అందించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని డా.ఇ. గంగాధర్ ని అభ్యర్థించారు. దీనికి వారు సాను కూలంగా స్పందించి త్వరలోనే కార్మిక శాఖ తరపున గృహ నిర్మాణ రంగ కార్మికుల లబ్ది కోసం మొబైల్ యా ప్ ద్వారా బిఓసిడబ్ల్యూ వెల్ఫేర్ కార్డులో చేరడానికి తెలం గాణ వ్యాప్తంగా శ్రీకారం చూడతామని తెలియజేసారు.

## కోట నీలిమను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బేగంపేట మే 15,ప్రభాతవార్త**

సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ,పవన్‌ఖేరాలను గురువారం ఆమె నివా సంలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఏబ్లాక్ అధ్యక్షులు షేక్ గౌస్,యువ నాయకులు అభిషేక్ అడపాలు కలిసారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలని,పార్టీ కోసం అహర్ని శలు శ్రమించిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరిని కలుపుకుని పార్టీని మరింత పటిష్టం చే యాలని కోట నీలిమ,పవన్‌ఖేరాలు వారికి సూచించా రన్నారు.

## మహాకాళీ అమ్మ వారి ఆలయంలో కోట నీలిమ పూజలు.

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ జన్మదినోత్సవం సందర్భంగా పవన్‌ఖేరా,కోట నీలిమ లు అమ్మ వారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ పూజలలో సనత్‌నగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు త్రికాల మనోజ్ కుమార్ ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూలతను పెంపొందిస్తాయి : రాజేశ్వరరావు

**కెపిహెచ్బి కాలనీ, మే 15, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూలతను పెంపొందిస్తాయ ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొ న్నారు. గురువారం ఫిరోజ్ గూడ నవజీవన్ నగర్‌లోని శ్రీశ్రీశ్రీ విజయ గణపతి సహిత ఉమ మహేశ్వర స్వామి వార్ల దేవాలయ ములో నూతన లక్ష్మీ ్మ విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహో త్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ఈ పుణ్యకార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం రాజేశ్వరరావుని ఆలయ కమిటీ సభ్యులు ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలోని సానుకూలతను పెం పొందిస్తాయనీ దేవాలయాల అభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు లు దాసరి శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బాలానగర్ బీజేపీ సీనియర్ నాయకులు రమేష్, శ్రీశైలం, శివరంజ ని, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

**అడ్డగుట్ట, మే 15 ప్రభాతవార్తః**

మే 20న దేశ వ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తుకారం గేట్ లేబర్ అడ్డా వద్ద బావన నిర్మాణ కార్మికుల తో కలిసి సిఐటియు సికింద్రాబాద్ జోన్ నాయకులు ఆర్.మల్లేష్, గోపాల్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, కర్షకులు జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అను కూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్న దని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందన్నారు. దేశవ్యాప్త నాలుగు లేబర్ కోడ్లను వాపస్ తీసుకోవాలని, ఇంద్ర పా ర్క్ వద్ద జరిగే ధర్నాకు ప్రతి కార్మికుడు పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో దేవయ్య,బరవి, దానయ్య, సాయిలు, మల్లేష్, రమేష్, రాజయ్య, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ డేకేర్ రూమ్‌ను ఏర్పాటు చేయాలి

**కంటోన్మెంట్, మే 15 ప్రభాతవార్తః**

మారేడ్‌పల్లిలో సీనియర్ సిటిజన్స్‌కు డే కేర్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకునాయక్‌లకు వినతి పత్రం సమర్పించారు. 2017 నుంచి డేకేర్ రూమ్ పెండింగ్‌లో ఉందని, వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ మారేడ్‌పల్లి అధ్యక్షుడు వెంకట్‌రావు, కార్యదర్శి నర్సింగ్‌రావు, జాయింట్ సెక్రటరీ వీరారెడ్డి, మాజీ అధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.









## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాటలు ఉత్తుత్తివే

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య**

**షాద్‌నగర్,ప్రభాతవార్త,మే15:** ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను మార్కెట్ యార్డులో కొనే దిక్కు లేదని, ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో వర్షానికి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, షాద్‌నగర్ సీనియర్ బీజేపీ నాయకుడు అందె బాబయ్య ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులోవరిరైతులు తీసుకువచ్చిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయిం దని ఆందోళనవ్యక్తంచేశారు. ఈసందర్భంగాఅందెబాబయ్య మాట్లాడుతూ ఆరుగాలంకష్టపడి పండించిన పంటలకు మార్కెట్‌లో కొనుగోలుచేసేశక్తి లేక రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవచూపి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, వెంటనే తడిసిన ధాన్యంతో పాటు పొడి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. రైతులపెట్టుబడికూడావెళ్లదీసేపరిస్థితిలేదని, మరోవైపు మంత్రిఉత్తమ్‌కుమార్ రెడ్డిధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు ఉత్తప్రకటనలు చేస్తున్నారని,వాస్తవపరిస్థితి ఆయన ప్రకటనలకు భిన్నంగా ఉందని ఆరోపించారు. కేంద్రంక్వింటాల్ వరికి రూ. 2300 మద్దతుధర కేటాయించారనిగుర్తుచేశారు. రైతులను పట్టించుకోక ాపోతే తీవ్రనష్టాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంశీకృష్ణ, ప్యాట అశోక్, మల్చలం మురళీ, భూషణ్, మఠం రిషికేష్, కురుమయ్య, ప్రశాంత్, పిట్టల సురేష్,మల్చలం రమేష్, జంబుల నరసింహ్మా, శివశంకర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి పాలన

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కడ్తాల్,మే15, ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో నీటి దహార్తి తీర్చడానికి నిధులనుండి పైప్ లైన్ పనులు ఎమ్‌పి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్బంగాఎమ్‌పి డామల్లురవి, ఎమ్మెల్యేకసిరెడ్డినారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పద్దెనిమిది గంటలు పని చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంపై పెను అప్పు భారం అయినా మహిళలకు ఆర్టీసీ ఫ్రీ బస్సు సౌకర్యం 500 కే సిలిండర్ ఆరోగ్యశ్రీ 10లక్షల పెంచి ఆడుకుంటున్నారు. అలాగే రైతు భరోసా ఇచ్చి రైతు రుణమాఫీదేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా 22 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అన్నారు రైతులకు సన్నవడ్లపై 500 బోనసిచ్చి ఆదుకుందన్నారు ార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సబావత్ బిచ్య నాయక్ అమనగల్ మండల పార్టీ అధ్యక్షులు జగన్,మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, డైరెక్టర్ చేగురి వెంకటేష్,జాటోవత్ జవహర్లాల్ నాయక్ హీరాసింగ్ నాయక్,స్టాలిన్ కిషన్ నాయక్ నాయక్ చందోజీ అమర్సింగ్ నాయక్,తులసి రామ్ నాయక్ స్టాలిన్ కిషన్ నాయక్ అనిల్ నాయక్ ఫరీద్ పాల్గొన్నారు

### హనుమాన్ దేవాలయం పునర్మాణానికి శంకుస్థాపన



**తలకొండపల్లిమే15,ప్రభాతవార్త:**తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి గురువారం నాడు శంకుస్థాపనచేశారు. మాజీహనుమాన్‌దేవాలయం ఛైర్మన్ ముత్యాల నరసింహులు మాటా ్లడుతూశిథిలావస్థలో ఉన్న హనుమాన్ దేవాలయం గోడను కూల్చివేసి నూతనంగా గోడ నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. పురాతనమైన హనుమాన్ దేవాలయం రాంపూర్ గ్రామానికి ఎంతో పవిత్రమైన దని స్వచ్ఛందంగా ఈ గోడ నిర్మాణం పూర్తి చేయనిన్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య వెంకట్ రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి రమేష్ బాలరాజ్ జంగ్లీ శివ కిరణ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను కాపాడుకుందాం

**తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మనరసింహ**

**తలకొండపల్లి మే15, ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు కు అడ్మిషన్లు ప్రారంభం జరుగుతున్నాయని శుక్రవారం విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ మాట్లాడుతూ,, తలకొండపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాల కోసం కొన్ని సంవత్సరాలుగా వివిధ పార్టీల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు, పోరాడి తలకొండపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలను సాధించుకున్నాము. అయితే సాధించుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు. ఎంపీసీ. బైపిసి. సీఈసీ. ఎం పి హెచ్ డబ్ల్యు. ఎం ఎల్ టి. లు ఉండగా ఏ ఒక్కరు చేరకపోవడంతోగతసంవత్స రంజూనియర్‌కళాశాలలోఏ ఒక్కరు చేరలేదన్నారు. ఈ సంవత్స రమైనావిద్యార్థులు పెద్ద ఎత్తున అడ్మిషన్స్ కావాలని కోరారు తలకొండపల్లి మండలానికి32గ్రామాలుఉన్నాయని టెన్త్ చదివిన విద్యార్థులు,372 మంది విద్యార్థులు ఉన్నారని వీరంతా తలకొండపల్లి ప్రభుత్వం కళాశాలలో చేరాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్య బోధనలు. ఉచితవిద్యఉచిత పాఠశాల పుస్తకాలను పంపిణీ జరుగుతాయన్నారు. గ్రంథాలయం సౌకర్యం కలదు ప్రతి గదిలలో సీసీ కెమెరాలతో క్లాస్ రూమ్ లో నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది విద్యార్థులకు ఎలాంటి అపాయం కలవకుండా చూసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ కాలేజీలలో చేరి తల్లిదండ్రులనుఇబ్బందులుగురి చేయకూడదని తెలిపారు. తలకొండపల్లి ప్రభుత్వం కళాశాలలో చేరాలని మనకా లేజీమనమేకాపాడుకోవాలని తల్లిదండ్రులను వివిధపార్టీలనాయకులను, విద్యార్థి సంఘాల నాయకులను, విద్యార్థులను కోరారు. నాయకులు వెంకటచారిశ్రీశైలంగోవర్ధన్ గణేష్ పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**కొందుర్గు, ప్రభాతవార్త, మే15 :** కార్పొరేట్ కంపెనీల ప్రయోజనం కోసమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిందని, ఈ లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని, ఈ విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 20న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్‌కోడ్ అమలు యతీ సిబ్బంది రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు, పదిలక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలని, అనారోగ్యంతో చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంజుల, అమృతమ్మ, రామచంద్రయ్య, జయమ్మ, రత్నయ్య, సత్తమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కోఆపరేటివ్ అధికారులు

**షాద్‌నగర్ రూరల్, మే 15, ప్రభాతవార్త** :షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని వరి కొనుగోలుకేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయ కో ఆపరేటివ్ అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భాంగా వారు వరి ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టాలని పలువురు రైతులకు సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోకుండా టార్పాలిన్ కవర్‌లతో కప్పి ఉంచాలని రైతులకు వివరించారు. బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డులో తడిసిన వరి, మొక్క జొన్న ధాన్యం ప్రైవేటు ట్రేడర్స్‌కు అమ్మడానికి తీసుకువచ్చినవిగా అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డును సందర్శించిన వారిలో డీసీఓ సుధాకర్, డీఎస్ఓ వనజాతరెడ్డి, వ్యవ సాయ విస్తరణ అధికారి తేజ్‌కుమార్, ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాస్, కొందుర్గు పాక్స్ సీఈఓఎం.డి. షరీఫ్‌ఉన్నారు.

## పండగలా తల్లిదండ్రుల పాదపూజ

**ఆమనగల్లు, మే, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో గురువారం పాదపూజ కార్యక్రమంవైభవంగాపండగలాసాగింది. పాదపూజకు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలోతరలిరావడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. సాయిరాం మెడికల్ అండ్ ఆప్టికల్స్ సౌజన్యంతో పాదపూజ కార్యక్రమంను వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ, మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేసవిశిక్షణ శిబిరం, తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం జరిగింది. ఆచార్యరమేశ్ గురూజీ పర్యవేక్షణలో జరిగినప్రముఖసంఘసేవకులు పాపిశెట్టి రాముశ్వేత దంపతులు, వందేమాతరంఫౌండేషన్‌రాష్ట్రకార్యదర్శి యడ్మమాధవరెడ్డి,సీజీఆర్‌లీలాలక్ష్మారెడ్డి, ప్రధానో పాధ్యాయులు శంకర్ ముఖ్య అథితులుగాహాజరైనారు. ఈమేరకు చిన్నారులు ప్రత్యేక పాత్రలో తల్లిదండ్రులకు పాదాలు కడిగి పూలు చల్లి సంప్రదాయంగా పూజలు చేశారు. పాదపూజ









## వార్షికోత్సవం విజయవంతం చేయండి

### కార్యదర్శి ఆశీర్వాదం

**చేవెళ్ల,మే15,ప్రభాతవార్త:**అనంతసాహితీసాంస్కృతిక రెండవ వార్షికోత్సవం ను ఈనెల 16వ తేదిన నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నామని, అనంత సాహితీ సాంస్కృతిక వార్షికోత్సవంను విజయంతం చేయాలని -ఆనంతసాహితీ సాంస్కృతిక వేదిక కార్యదర్శి ఆశీర్వాదం కోరారు .గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆనంత సాహితీసాంస్కృతిక వేదిక కార్యదర్శి ఆశీర్వాదం మాట్లాడుతూ రవీంద్రభారతిలోశ్రీ దోరవేటి చెన్నయ్య రచించిన ఆజరామరంచారిత్రక పద్య నాటక ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వాగ్దేయ కారులు శాసనమండలి సభ్యులు గోరెటి వెంకన్న, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరిక్రిష్ణా, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అద్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి,తెలంగాణ సాహిత్య ఆకాడమి కార్యదర్శి గ్రహితప్రముఖ కవిడాక్టర్ అమ్మంగి వేణుగోపాల్,ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగువిభాగం పూర్వచార్యులు డాక్టర్‌బాగయ్య, అనంత గౌరవ అధ్యక్షులుబిపి. నరసింహులుగుప్తా, అనంత సలహదారులు ఈటల సమ్మన్న,తాల్జారా ఒసింగ్,పట్టాల అశోక్, ఆనంత సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బొబ్లాద్ రాఘవేంద్రలు పాల్గొంటారన్నారు.వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కథలు,కవితల పోటీల్లో గెలిచిన వారికి తుల్జారాంసింగ్‌ఠాకూర్ సహకారంతో బహు మతులను అందజేస్తామన్నారు. ఉమ్మడిరంగారెడ్డి జిల్లాలోని ప్రతి ఒక్కరు అనంత సాహితీ సాంస్కృతిక వార్షికోత్సవంలో పాల్గోని విజయంతం చేయాలని కోరారు. యాదగిరి తెలిపారు.

## ఎంపి ఈటల పై జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం

### -బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కుంద్రు నర్సిములు

**దౌల్తాబాద్,మే 15,ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డిచేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు సరికాదని కొడంగల్ నియోజకవర్గ బిజెపికన్వీనం కుంద్రున ర్సిములు అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అనుక్షణంపేదలసంక్షేమం కోసం,నిస్సాహాయుల భరోసా కోసం, వారిపక్షాన నిలిచిపోరాటంచేస్తున్న ప్రజానాయకుడుఈటెలరాజేందర్‌అటు ప్రభుత్వా ని న్నిఇటుయంత్రంగాన్ని ప్రశ్నిస్తున్న విధానాన్ని జీర్ణించుకోలేకనే తీవ్ర స్థాయిలోవారిని దూషించడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగ్గించుకొని ప్రజా సమస్యల సాధనపై,ప్రజలసంక్షేమంపై దృష్టిపెడితేబాగుంటుందనిసూచించారు. అహంకారధోరణితో వ్యవహారిసే ప్రజలే తగిన బుద్ధి చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం

### బిజెపి మహిళా మెర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య క్రిష్ణాగౌడ్

**చేవెళ్ల,మే15,ప్రభాతవార్త:** వీరవనితల పుట్టిన నెలపై తెలంగాణ అడబిడ్డలకు ఘెర అవమూనం జరిగిందని భారతీయ జనతా పార్టీ మహిళా మెర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య క్రిష్ణాగౌడ్ అగ్రహం వ్యక్తం చేశారు.గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ మహిళా మెర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య క్రిష్ణాగౌడ్ మాట్లాడుతూ అందాల పోటీలకు వచ్చిన యువతులకాళ్లనుమహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం సరికాదన్నారు. తెలంగాణఅడబిడ్డల అత్మఅభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాల దగ్గర పెట్టెలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడంపై తీవ్రంగా మండిపడ్డారు. వీదేశి అందగత్తెలకు తమ కాలు కడిగి రుమాలుతో తుడిపించడం దేనికి సంకేతంమని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమన్నారు.తెలంగాణ అడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాల్లు కడిగించడం,తుడిపించడం అత్యంత దుర్మార్గామైన చర్యలన్నారు. తెలంగాణ గర్వించే సమ్మక్క సామక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం భాదకరమన్నారు.యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని బిజెపి మహిళా మెర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య క్రిష్ణాగౌడ్ హెచ్చరించారు.

## పంటలలో తగిన జాగ్రతలు తీసుకోవాలి

**మాడ్గుల,మే15,ప్రభాతవార్త:**-రైతులు పంటలలో తగిన జాగ్రతలు తీసుకోవాలనిశాస్రవేత్తలుడాక్టర్ ప్రవీణ్,డాక్టర్ మురళిలు అన్నారు .గురువారం మాడుగుల మండలంలోని నాగిల్ల గ్రామంలో రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మురళిలు మాట్లాడుతూ రైతులు సాగుకు సిద్ధమవుతున్న వేళ పంటల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. విత్తనం మొదలుకొని పంట అమ్మే వరకు తదితర అంశాలపై రైతులకు తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. అంతేకాకుండా పంట మార్పిడి నీటిని యాజమాన్యం చేయడం సేంద్రియ వ్యవసాయం నూతన వంగడాలు వివిధ రకాల పంటలలో చీడపీడల యాజమాన్యం నేల సంరక్షణ చెట్లను నాటడం ద్వారా కలిగే లాభాలు తదితర అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ నాయక్ ప్రియాంక జోష్న భార్గవి,ఏం సి డైరెక్టర్ ఉడతల యాదయ్య పాల్గొన్నారు.

## రూ.86వేలు మాయం చేసిన సైబర్ నేరగాళ్లు

### బేగంపేట మే 15,ప్రభాతవార్త

ఇంట్లో ఉన్న టీవీ పాడైపోతే దాని రిపేరు చేయించేందుకు గూగూల్‌లో చెక్ చేస్తున్న వ్యక్తిని సైబర్ నేరగాళ్లు మోసం చేసి 86వేలు అతని ఖాతా నుంచి మాయం చేసిన సంఘట న బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది .పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట ప్రకాశం నగర్ కు చెందిన రామారావు ఇంట్లోని సోని టీవీ పాడవడంతో మరమ్మతుల చేయించేందుకు గూగూల్‌లో చెక్ చేసాడు.గూగూల్‌లో కనిపించిన ఓ నెంబర్ కు ఫోన్ చేసాడు.వివరాలు అడిగిన అవతలి వ్యక్తి రూ 9 పంపమని చెప్పడంతో అతను చెప్పిన నెంబర్‌కు రూ 9పంపించాడు.దీంతో వెంటనే రామారావు బ్యాంకు ఖాతా నుంచి రూ 86వేలు గల్లంత య్యాయి.దీంతో తాను మోస పోయినట్లు గ్రహించిన బాధితుడు గురువారం పోలీసుల కు ఫిర్యాదు చేయడంతో బేగంపేట పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయశాఖ అధికారుల తనిఖీలు

**కొడంగల్,మే 15ప్రభాతవార్త:**

తెలంగాణా-కర్నాటక సరిహద్దు కొడంగల్ మండలంలోని రావులపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు.కర్నాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి రాష్ట్రంలో అమ్మకానికి తీసుకొచ్చిన వడ్ల ట్రాక్టర్:లను సరిహద్దు చెక్‌పోస్టులో తనిఖీ చేసి పట్టుకోవడం జరిగింది.అందులో తరలిస్తున్న సుమారు 500 బస్తాల వడ్లకు సంభందించి ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో ఆ వడ్లను అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసుకొని తరిగి కర్నాటక రాష్ట్రంకి పంపించడం జరిగింది.అలాగే రాష్ట్ర సరిహద్దు గ్రామాల రైతులకు తమ వడ్లు తీసుకొని రావద్దు అని సూచించినట్లు ఏఈఓ ఇసాక్ హెరాల్డ్ తెలిపారు.ఈ తనిఖీల్లో ఏఈఓ ఇసాక్ హెరాల్డ్‌తో పాటు ఎఎస్సై ఎల్లప్ప,కానిస్టెబుల్ శ్రీకాంత్,శంకర్ తదితరులున్నారు

## రైతులను వెంటాడుతున్న అకాల వర్షాలు

**నవాబుపేట,మే15,ప్రభాతవార్త:** అకాలవర్షాలు రైతును వెంటాడుతున్నాయి.దీంతోవారుపంటలనునష్టపోతున్నారు.బుధవారం సాయంత్రం, గురువారంఉదయం61.8మీమీ వర్షపాతం నమో దైయింది. గత 15రోజులుగా అడపదడప వర్షాలు కురుస్తునే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉల్లి గడ్డ పంటపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని రైతులు ఆందోళనవ్యక్తం చేశారు.ఉల్లిగడ్డపంటపై వర్షంకురువడంతో గడ్డ నిలువఉండదని త్వరగతిన పాడైపోతుందని తక్కువ ధరకే విక్రియించాల్సి వస్తుందని వారు తెలిపారు. అదే విధంగా మామిడి పంటపై కూడా తీవ్ర ప్రభావం పడిందని ఈదురు గాలులకు మామిడి కాయలు పడిపోయాయనిమామిడి రైతులు చెప్పారు.

## అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**ఆమనగల్లు, మే15,ప్రభాతవార్త:** అకాల వర్షాలు అన్నదాతల పాలిట శాపంగా మారిన రాష్ట్ర కాంగ్రెస్‌సర్కారు అండగా నిలుస్తుందని బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షుడు యాట నర్సింహ్మా అన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకుతడిసిన ధాన్యంను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అధైర్యపడకుండా అన్నదాతలు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. ఆమనగల్లు మార్కెట్ యార్డును గురువారం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లతో కలిసి యాట నర్సింహ్మా సందర్శించారు. మార్కెట్‌యార్డులో నిర్వహిస్తున్న వరికొనుగోలు కేంద్రంను పరిశీలించి అక్కడే ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆరబోసిన ధాన్యం అకాల వర్షాల పాలైందని రైతులు నిట్టూర్పు వ్యక్తం చేయగా యాట నర్సింహ్మా ధైర్యం చెప్పారు. ప్రతి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని ఆయనభరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకుని గిట్టుబాటు ధరలు పొందాలని ఆయన సూచించారు.అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు అభివృద్ధికొరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు సాహసోపేతమైన నిర్ణయాలు, సంక్షేమపథకాలను అమలుచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోనిరాధరణకు గురై అసంపూర్తిగా మిగిలిపోయిన సాగునీటి ప్రాజెక్టు పనులు త్వరతగతిన పూర్తిచేసేందుకు ప్రభుత్వంపణాళికలు రూపొంది స్తుందన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టునుపూరి ్తచేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నాడని త్వరలోనే పనులు పూర్తి చేసుకుని లక్షలఎకరాలను సాగులోకి తీసుకువస్తారని నర్సింహ్మా ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రఆర్థిక వ్యవస్థ బాగులేకున్నా అన్నదాతలకు ఇచ్చినమాట ప్రకారం ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫి చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చరిత్ర సృష్టించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించడానికి రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచడానికి పలు పథకాలు అమలు చేస్తున్నారని యాట నర్సింహ్మా తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, రైతుబంధు, సన్నాలకు బోనస్,ఉచితవిద్యుత్‌పథకాలు అందుకునిదర్శన మన్నారు. మండలపార్టీఅధ్యక్షుడుతెల్గమళ్ళ జగన్,పట్టణ అధ్యక్షుడు వస్పులమానయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు వస్పుల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

### మూడు రోజుల్లో ఆక్రమణలు తొలగించాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే15 :** పట్టణంలోని న్యూ రాఘవేంద్ర కాలనీకి సంబంధించిన 20ఫీట్ల రోడ్డును ఆక్రమించినట్లు అధికారుల విచారణలో తేలిందని, మూడు రోజుల్లో ఈ అక్రమ కట్టడాలను తొలగించకపోతే మున్సిపల్ అధికారులే చర్యలకు పూనుకుంటారని, దానికి అయ్యేఖర్చు కూడా వసూలు చేస్తారని అల్టిమేటం జారీ చేశారు.

హలో షాద్‌నగర్ కేపీ సోషల్ మీడియా గ్రూపులో వచ్చిన వార్తపై మున్సి పల్ శాఖ అధికారులు స్పందించారు. న్యూ రాఘవేంద్ర కాలనీలో 20 ఫీట్ల రోడ్డు వ్యవహారంలో ఆక్రమణలకు పాల్పడిన వ్యక్తికి నోటీసులు జారీ చేశారు.









## వట్టినాగులపల్లిలో

### కరెంటు షాక్‌తో గేదె మృతి

**నార్సింగి, మే 15 ప్రభాతవార్త :**

గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో గురువారం కరెంటు షాక్‌తో ఓ గేదె మృతి చెందింది. ఎప్పటిలాగే గురు వారం కూడా పొలానికి మేత మేసేందుకు వెళ్లిన గేదెకు పొలంలో తెగిపడ్డ కరెంటు వైర్లు తగులడంతో సంఘటనా స్థలంలోనే ఆ గేదె మృతి చెందింది. రైతు గడిల నర్సింగ్ రావ్ తన గేదె మృతిచెందిందని కన్నీళ్ల పర్యాంతమయ్యాడు.గేదెల పాలు అమ్ముకొని జీవిస్తున్నానని, పాలిచ్చే గేదె మృ త్యువాత పడడంతో నాకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రభుత్వం గాని, కరెంటు అధికారు లు గాని నర్సింగ్‌రావ్ కోరుతున్నాడు. గ్రామస్థులు మాత్రం గేదె తన ప్రాణాలు పోగొట్టుకొని, ప్రజలను అప్రమత్తం చేసిందని, ప్రజల ప్రాణాలను కాపాడిందని పేర్కొంటున్నారు. చిన్న పిల్లలు అటు వైపు వెళ్లి ఉంటే ప్రాణనష్టం జరిగి ఉండేదని, విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, కరెంటువైర్లువేలాడకుండా, తెగిపడిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వట్టినాగులపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.


